



బాధ్యతలు స్వీకరిస్తున్న విసి హెచ్.సుదర్శనరావు

రైతుకు రాయితీ పెంపు





◆ డ్రిప్, స్ప్రింక్లర్లపై కొత్త మార్గదర్శకాలు
◆ ఎస్సీ,ఎస్టీ చిన్నసన్న కారు రైతులకు వంద శాతం
◆ ఇతరులకు 90 శాతం సబ్సిడీ

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

డ్రిప్,స్ప్రింక్లర్ల రాయితీల్లో ప్రభుత్వం మార్పులు చేసింది. గతంలో ఉన్న దానికంటే రాయితీని పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు సంబంధించిన కొత్త మార్గదర్శకాలనూ ఇచ్చింది. ఇందులో ప్రధానంగా ఉద్యానవన రైతుకు ఊరట లభించే అవకాశముంది. అంతకు మునుపు ఐదు ఎకరాల్లోపున్న వారికి 90 శాతం సబ్సిడీనిచ్చి, ఆపైనున్న రైతులకు 70 శాతం సబ్సిడీ ఉంది. కొత్తగా జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఈ రాయితీ మరింతగా పెరగనుంది.

ఎస్సీ,ఎస్టీ రైతులకు ఉచితం

ఐదు ఎకరాల్లోపు సాగుభూమి కలిగిన ఎస్సీ,ఎస్టీ రైతులకు వంద శాతం సబ్సిడీతో డ్రిప్ ఇచ్చే విధంగా ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. ఇందులో కేంద్ర ప్రభుత్వ వాటా 33 శాతం కాగా, 67 శాతం రాష్ట్ర ప్రభుత్వం వాటాగా ఉండనుంది. సబ్సిడీ మొత్తం రూ.2.18 లక్షలు ఉండనుంది. ఎస్సీ,ఎస్టీకాని ఇతర సన్న చిన్నకారు రైతులు ఐదు ఎకరాల్లోపు భూమి కలిగిన వారికి 90 శాతం సబ్సిడీతో డ్రిప్ ఇవ్వనున్నారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం 33 శాతం వాటాకాగా, రాష్ట్ర ప్రభుత్వం 57 శాతం వాటా ఇవ్వనుంది. తక్కిన పది శాతం రైతు తన వాటాగా కట్టాల్సి ఉంటుంది. ఇక రాయలసీమ జిల్లాలతోపాటు, ప్రకాశం జిల్లా, ఇతర ప్రాంతాల్లో ఎస్టీ రైతులు ఐదు ఎకరాల నుంచి పది ఎకరాల వరకు భూమి ఉన్నప్పటికీ 90 శాతం సబ్సిడీతో డ్రిప్ ఇవ్వనున్నారు.ఇందులో సబ్సిడీ విలువ గరిష్టంగా రూ.3.46 లక్షలు ఉండనుంది. కోస్తా ప్రాంతంలో ఉన్న వారికి 70 శాతం సబ్సిడీతో డ్రిప్ ఇవ్వనున్నారు. స్ప్రింక్లర్లకు మాత్రం అందరికీ 50 శాతం సబ్సిడీతో ఇవ్వనున్నారు.


కాస్త ఊరట

ప్రభుత్వం జారీ చేసిన కొత్త మార్గదర్శకాలతో రైతుకు కాస్త ఊరట లభించనుంది. ప్రధానంగా ఉద్యానవన రైతుకు ఊరట లభించే అవకాశముంది. గతం నుంచి సబ్సిడీ పెంచాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఈ సబ్సిడీని తగ్గించడంతోపాటు పరికరాలు కూడా ఇవ్వకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పుడు ఈ సబ్సిడీ పెంపుదలతో పెట్టుబడుల్లో వెసలుబాటు లభించినట్టయింది.

జెఎన్‌టియును అభివృద్ధి పథంలో తీసుకెళ్తా

బాధ్యతల స్వీకరణలో విసి హెచ్.సుదర్శనరావు

ప్రజాశక్తి -అనంతపురం



విసి సుదర్శనరావును అభినందిస్తున్న రిజిస్ట్రార్ కృష్ణయ్య

అనంతపురం జెఎన్‌టియును అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని వైస్‌ఛాన్సలర్ హెచ్.సుదర్శనరావు తెలియజేశారు. జెఎన్‌టియు విసిగా బుధవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తనపై ఎంతో నమ్మకంతో రెగ్యులర్ ఉపకులపతిగా నియమించారన్నారు. తాను చదువుకున్న కళాశాల, మొదట ఉద్యోగం చేసిన యూనివర్సిటీకి ఉపకులతిగా నియమితులు కావడంతో ఆనందాన్ని ఇస్తోందన్నారు. తోటి ఉద్యోగులు, సిబ్బంది అందరి సహకారంతో అనంతపురం జెఎన్‌టియు అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలియజేశారు. బాధ్యతలు చేపట్టిన విసి సుదర్శనరావును రిజిస్ట్రార్ ఎస్.కృష్ణయ్య, ఓఎస్‌డిటు వీసీ ఎన్. దేవన్న, జెఎన్‌టియు ఇంజిరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ చెన్నారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ వసుంధర, పులివెందుల కళాశాల ప్రిన్సిపాల్ విష్ణు వర్ధన్, ఓటిపిఆర్ఐ డైరెక్టర్ సుబ్బారెడ్డి, వర్సిటీ డైరెక్టర్లు సురేష్ బాబు, దుర్గాప్రసాద్, నాగప్రసాద్ బాబు, పరీక్షల విభాగం కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామి నేషన్ ఏపీ శివకుమార్, డిప్యూటీ రిజిస్ట్రార్ దుర్గాప్రసాద్, రంగనాయక్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ నాగభూషణ్, సునీల్ కుమార్‌తో పాటు రాధా ప్రింటర్స్ అధినేత టి.ప్రసాదరావు, వివిధ విభాగాల ఆధిపతులు, ప్రయివేటు ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యాలు పుష్ప గుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

అవగాహనతో సైబర్ నేరాల నియంత్రణ

అదనపు ఎస్పీ డివి.రమణమూర్తి

ప్రజాశక్తి-అనంతపురం క్రైం



అవగాహన కల్పిస్తున్న అదనపు ఎస్పీ డివి.రమణమూర్తి

అవగాహన, అప్రమత్తతో సైబర్ నేరాలను నిరోధించవచ్చని అదనపు ఎస్పీ డివి.రమణమూర్తి తెలిపారు. బుధవారం స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాల్లో రిటైర్డ్ ఉద్యోగులకు సైబర్ సురక్ష (మన భద్రత-మన బాధ్యత) కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ నేరాలు అధికంగా చోటు చేసుకుంటున్నాయన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల అకౌంట్లలో డబ్బులు ఉంటాయని గుర్తించి సైబర్ నేరగాళ్లు వాటిని తస్కరించే కుట్ర చేస్తారన్నారు. అపరిచితుల ఫోన్ కాల్స్, మెయిల్స్, మెసేజీలకు ఎలాంటి స్పందన ఇవ్వరాదన్నారు. అనంతరం సైబర్ సెల్ సిఐ షేక్ జాకీర్ సైబర్ నేరాల ఉచ్చులో పడుకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలన్న దానిపై వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర, కేంద్ర, పెన్షనర్ల సంఘం నాయకులు, పెన్షనర్లు పాల్గొన్నారు.

ఉపాధి పనులు కల్పించండి

ప్రజాశక్తి-యల్లనూరు

మండల వ్యాప్తంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను కూలీలందరికీ కల్పించాలని ఎంపిడిఒ వాసుదేవరరెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ 100 రోజుల పని కల్పించాల్సి ఉందన్నారు. ఫారం పాండ్, డకౌట్ ఫాండ్‌లతో పాటు రైతులకు అవసరం అయిన పనులను ఉపాధి కింద కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

పి-4పై సచివాలయ సిబ్బందికి అవగాహన

ప్రజాశక్తి-యల్లనూరు

అభివృద్ధిలో భాగంగా పి-4 అమలుకు తీసుకోవాల్సిన చర్యలపై సచివాలయ సిబ్బందికి ఎంపిడిఒ వాసుదేవరరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపిఒ కార్యాలయం నుంచి ఉన్నత అధికారులు జూమ్ ద్వారా పి-4కు సంబంధించిన పలు విషయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్, వెల్ఫేర్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

అంబేద్కర్ భవనాన్ని ఆక్రమిస్తే ఊరుకోం

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ వద్ద సర్వే నెంబర్ 529 -2, 540 -2లో 71 సెంట్లను అంబేద్కర్ భవనానికి కేటాయించారని, ఇటీవల దీనికి కొందరు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని ఇదే జరిగితే ఊరుకునేది లేదని శింగనమల నియోజకవర్గం వైసిపి ఎస్సీ సెల్ కన్వీనర్ వరికూటి కాటమయ్య హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో 71 సెంట్లను అంబేద్కర్ భవనానికి కేటాయించగా కొందరు ఇందులో తమకు 12 సెంట్లు ఉందని తప్పుడు పత్రాలు స్థలాన్ని కాజేసేందుకు చూస్తున్నారని చెప్పారు. అధికారులు స్పందించి ఈ స్థలం అన్యాక్రాంతం కాకుండా అంబేద్కర్ భవన్ కోసం పూర్తిగా కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

బాల్య వివాహాలను అరికడదాం

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని డా॥ఇంద్ర ప్రియదర్శిని తెలిపారు. బుధవారం మండల పరిధిలోని కొర్రపాడు గ్రామంలో లింగ వివక్ష నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు, గ్రామస్తులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలను గ్రామస్తులకు తెలియజేశారు. బాలికలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా॥పర్వీన్, ఈ కార్యక్రమంలో సిసి పుల్లారెడ్డి, అనిమేటర్ నారాయణస్వామి, ఆరోగ్య కార్యకర్త రాజేంద్ర ప్రసాద్, ఎఎన్ఎం రామలక్ష్మి , ఆశాలు పాల్గొన్నారు.

తల్లీబిడ్డ సంరక్షణకు కృషి చేయండి

అనంతపురం సిటీ : తల్లీబిడ్డ సంరక్షణకు కృషి చేయాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ స్టేట్ అడిషనల్ డైరెక్టర్ డా. అనిల్ కుమార్ ఆదేశించారు. జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం ఆయన నగరంలోని డిఎంహెచ్ఒ కార్యాలయంలో డిఎంహెచ్ఒ డా. ఈబి.దేవితో కలిసి తల్లీ బిడ్డల వైద్య సేవలు, గర్భిణుల విషయంలో తక్కువగా నమోదు చేసిన వివిధ పిహెచ్‌సిల వైద్యాధికారులతో పాటు మిగిలిన పిహెచ్‌సిల వైద్యాధికా రులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది తల్లీబిడ్డలకు అందించే అన్ని రకాల వైద్య సేవలను తప్పనిసరిగా అందించాలని ఆదేశించారు. సమావేశంలో ప్రోగ్రాం అధికారులు డా. యుగంధర్, డా. అనుపమ, డా. రవిశంకర్, ఎంఒఓ మహ్మద్ రఫీ, కిషోర్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల ఆత్మహత్యలపై ప్రభుత్వం స్పందించాలి

గుత్తి : ఉమ్మడి అనంతపురం జిల్లాలోని కార్పొరేట్ కళాశాలల్లో ఫీజుల్ల ఒత్తిళ్లతో ఇటీవల పలువురు విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడినా కూటమి ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు సి.రమేష్, మండల కార్యదర్శి ధను మండిపడ్డారు. పట్టణంలో బుధవారం ఎస్ఎఫ్ఐ నాయకులతో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థుల మరణాలపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ నిర్వహించి కార్పొరేట్ విద్యాసంస్థలపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రాజేష్, చరణ్‌యాదవ్, నరేష్, జిలాన్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.



చిన్నారులతో కలిసి తరగతి గదిని ప్రారంభిస్తున్న ఎస్పీ జగదీష్, విశాల ఫెర్రర్

పోలీస్ రక్షక్ ప్రీ ప్రైమరీ స్కూల్‌కు

40 టేబుల్స్ అందజేత

ప్రజాశక్తి -అనంతపురం క్రైం

జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో నిర్వహిస్తున్న పోలీస్ రక్షక్ ప్రీ ప్రైమరీ స్కూల్‌కు ఆర్డీటీ, భవిష్య ఇరిగేషన్స్ సంయుక్తంగా రూ.1.40 లక్షలు విలువజేసే 40 టేబుల్స్‌ను అందించారు. ఎస్పీ పి.జగదీష్, ఆర్డీటీ మహిళా సాధికారత విభాగం డైరెక్టర్ విశాల ఫెర్రర్ బుధవారం పోలీస్ రక్షక్ ప్రీ ప్రైమరీ స్కూలును సందర్శించారు. పిల్లలతో కాసేపు ముచ్చటించారు. స్కూలులో ఉన్న సౌకర్యాలు, తరగతుల నిర్వహణ, పరిసరాలను పరిశీలించారు. పోలీసు పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఆర్డీటీ ఇదివరకే స్పానిష్ టీచర్‌ను కేటాయించడం అభినందనీయం అని ఎస్పీ తెలిపారు. పాఠశాలకు 40 టేబుల్స్ అందజేసిన ఆర్డీటీ, భవిష్య ఇరిగేషన్స్ యజమాని చల్లా శ్రీనివాసులుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం అర్బన్ డీఎస్పీ శ్రీనివాసరావు, ఏఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, సిఐలు క్రాంతికుమార్, ధరణీకిశోర్, విశ్వనాథచౌదరి, ఆర్ఐ మధు, ఆర్డీటీ హౌసింగ్ విభాగం డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్ పాల్గొన్నారు.

ఎన్నికల హామీల అమలులో ప్రభుత్వం విఫలం : సిపిఎం

ప్రజాశక్తి-ఆత్మకూరు

ఎన్నికల హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని సిపిఎం నాయకులు విమర్శించారు. కేంద్ర బడ్జెట్‌లో పేదలు, బడుగు, బలహీన వర్గాల ప్రజలు, కార్మికులకు చేసిన అన్యాయంపై బుధవారం ఆత్మకూరులో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. నాయకులు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి రూ. లక్ష కోట్లు కేటాయించాలని, ఉపాధి హామీకి నిధులు కేటాయించాలని, సూపర్ సిక్స్, ఎన్నికల హామీలు వెంటనే అమలు చేయాలన్నారు. రైతులకు పెట్టుబడి సాయం రూ. 20వేలు వెంటనే ఇవ్వాలని, రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల నాయకులు శివశంకర, ఎన్‌పిఆర్‌డి జిల్లా కార్యదర్శి రామయ్య, ఆవాజ్ వలి, ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు రాజేశ్వరమ్మ, వెంకటమ్మ, లక్ష్మన్న, కర్రెన్న, సి.లక్ష్మన్న, బువ్వమ్మ, తదితరులు పాల్గొన్నారు



నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు



ఒప్పందాలు చేసుకుంటున్న ఎస్వీ డిగ్రీ, పీజీ కళాశాల ప్రొఫెసర్లు

ఎస్వీ డిగ్రీ, పీజీ కళాశాల ఒప్పందం కొనసాగింపు

ప్రజాశక్తి -అనంతపురం

నగరంలోని ఎస్‌వి డిగ్రీ, పజీ కళాశాల అటల్ ఇంక్యూబేషన్ సెంటర్ (ఎఐసి) ఎస్‌కెయూతో ఒప్పందాన్ని కొనసాగిస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ నాగభూషణ రాజు తెలిపారు. బుధవారం ఎఐసితో కొనసాగింపు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసిన వాటిని కళాశాల యాజమాన్యంతో మార్చుకున్నారు. కొత్త వ్యాపార ఆలోచనలతో వచ్చే విద్యార్థులకు స్టార్టప్ సాయం, మోటార్స్ ఏర్పాటు, ఉద్యోగాల సృష్టి, విద్యార్థుల జీవన నాణ్యతను మెరుగుపరచడం, వ్యాపార రంగాల్లో స్థిరపడేందుకు ఎఐసి సహాయ సహకారాలు అందిస్తుందని ప్రొఫెసర్ నాగభూషణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ఛైర్మన్ సి.చక్రధర రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డా॥ఎన్‌వి.ప్రసాద్, ఎఐసి మేనేజర్ సి.చంద్రమౌళి, ఎఐసి అసోసియేట్ పి.జ్యోతి, కళాశాల ఎఐసి కన్వీనర్ డా॥ఎస్.రిజ్వానా బేగం పాల్గొన్నారు.

రస్తా సమస్యను పరిష్కరిస్తాం

కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్

ప్రజాశక్తి-ఆత్మకూరు



రస్తా ప్లాన్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

ఆత్మకూరు మండలం మదిగుబ్బ గ్రామంలో పొలానికి సంబంధించి రస్తా సమస్యపై అర్జీదారుడు ఇచ్చిన అర్జీను పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామని కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్ తెలియ జేశారు. క్షేత్రస్థాయిలో రెవెన్యూ సదస్సులలో ఇచ్చిన (పీజీఆర్ఎస్) అర్జీకి సంబంధించి ఆత్మకూరు మండలం మదిగుబ్బ గ్రామంలో సమస్యను మండలాధికారులతో కలిసి కలెక్టర్ బుధవారం పరిశీలించారు. మదిగుబ్బ గ్రామానికి చెందిన అర్జీదారుడు జింకల నరసింహులు రస్తా విషయమై ఇటీవల అధికారులకు అర్జీ ఇచ్చారు. దీనిపై కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి అధికారులు, రైతులతో సమగ్ర వివరాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇద్దరు వ్యక్తుల మధ్య విస్తీర్ణంలో తేడాలు ఉన్నాయన్నారు. అన్ని పరిశీలించి ప్లాన్ మార్క్ ప్రకారం రస్తా చూపించాలని అనంతపురం ఆర్డీవో, మండల తహశీల్దార్‌ను ఆదేశించారు. మిగిలిన భూమికి సంబంధించి చట్ట ప్రకారం ఎవరికి హక్కులు ఉంటాయో వారికి హక్కులు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు, తహశీల్దార్ లక్ష్మి నాయక్, ఎంపిడిఒ లక్ష్మినారాయణ, మండల సర్వేయర్ మధుర, విలేజ్ సర్వేయర్ ప్రియ, వీఆర్వో వీరాంజనేయులు, వీఆర్ఏలు సర్దాని, శ్రీకాంత్, అర్జీదారులు, తదితరులు పాల్గొన్నారు.

22న మందకృష్ణ మాదిగ రాక

అనంతపురం కలెక్టరేట్ : ఈ నెల 22న అనంతపురంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అత్యవసర కార్యవర్గ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర కమిటీ ఛైర్మన్ బిసిఆర్.దాస్ తెలిపారు. 22న గుత్తి బైపాస్‌లోని బల్లా కన్వెన్స్‌హాల్‌లో జరిగే సమావేశానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని తెలిపారు. జిల్లాలోని ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

అహుడా అభివృద్ధికి కలిసి పనిచేద్దాం : ఛైర్మన్

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

నగరీకరణలో భాగంగా నవీకరణను జోడించి అహుడా అభివృద్ధికి కలిసి పని చేద్దామని ఛైర్మన్ టిసి.వరుణ్ తెలిపారు. ఆయన బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ వి.వినోద్ కుమార్‌ని కలిసి అహుడా అభివృద్ధి కోసం రూపొందించిన పలు ప్రతిపాదనలను సమర్పించారు. అలాగే పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. నగర, పట్టణీకరణ, పౌరులు, భూ భద్రత సంరక్షణ కోసం టిసి.వరుణ్ తీసుకుంటున్న పలు చర్యలను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో డిజిటలైజేషన్ ద్వారా పౌరులకు భూ హక్కు సంరక్షణ కల్పించేందుకు రూపొందించి అవలంబిస్తున్న చర్యల గురించి టిసి.వరుణ్ కలెక్టర్‌కు వివరించారు.



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న అహుడా ఛైర్మన్

ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ల తనిఖీ

ప్రజాశక్తి-తాడిపత్రి

పట్టణంలోని ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్‌ను బుధవారం జిల్లా డిప్యూటీ కమిషనర్ పి.నాగ మద్దయ్య, ఎక్సైజ్ ఆఫీసర్ బి.రామ్మోహన్‌రెడ్డి సందర్శించి రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసులు, నవోదయం 2.0 నాటు సారాయి నిర్మూలన గురించి సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం సిబ్బందితో కలిసి పట్టణంలోని పలు బార్ అండ్ రెస్టారెంట్లు, మద్యం షాపులను తనిఖీ చేశారు. అలాగే కల్లు దుకాణాలకు వెళ్లి రసాయనిక పరీక్షల కోసం నమూనాలను సేకరించారు. ఎంఆర్‌పికే విక్రయించాలని ఆదేశించారు.

ఉరవకొండ : స్థానిక ఎక్సైజ్ స్టేషన్‌ను బుధవారం జిల్లా డిప్యూటీ కమిషనర్ పి.నాగమద్దయ్య సందర్శించి రికార్డులను పరిశీలించారు. స్టేషన్ పరిధిలో ఎక్సైజ్ నేరాలు, సిబ్బంది పనితీరుపై సమీక్షించారు. మద్యం అక్రమ రవాణాపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం విడపన కల్లు వెళ్లి మద్యం షాపును తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకే అమ్మకాలు చేపట్టాలని, అదనంగా వసూలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం విడపనకల్లు, డొనేకల్ ఎక్సైజ్ చెక్ పోస్టులను తనిఖీ చేసి పనితీరుపై సమీక్షించారు. సీసీ కెమెరాలను పరిశీలించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ సూపరింటెండెంట్ రేవతి, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ రవిచంద్ర, బిఎంపిపి ఇన్‌స్పెక్టర్ కవిత, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జగన్‌కు రాష్ట్రంలో తిరిగే అర్హత లేదు

ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు

ప్రజాశక్తి-రాయదుర్గం రూరల్



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కాలవ

రాజ్యాంగాన్ని ధిక్కరిస్తూ, నేరస్థులను వెనకేసుకొస్తున్న వైసిపి అధినేత జగన్‌కు రాష్ట్రంలో తిరిగే అర్హత లేదని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ధ్వజమెత్తారు. పట్టణంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో బుధవారం కాలవ మీడియా సమావేశంలో మాట్లాడారు. జగన్ వైసిపి హయాంలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి, సంక్షేమాకి పాతరేశాడని, రాష్ట్రాన్ని అన్ని విధాలా దివాలా తీయించాడన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో కీలకపాత్ర పోషిస్తున్న పోలీసులనే బట్టలూడదీసి బజారు కీడుస్తానంటూ చేసిన హెచ్చరికలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయన్నారు. రాజ్యాంగాన్ని ధిక్కరించడం, వ్యవస్థలను అవమానపరచడం, చట్ట సభలో మహిళల పట్ల నీచమైన భాషను వాడిన, దళిత యువకుడిని నిర్బంధించి వేధించిన నేరస్థున్ని వేనకేసుకురావడం జగన్ వికృత మనస్తత్వానికి నిదర్శనమఅన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో పాటు తన అనుభవం, పాలనా సామర్థ్యంతో సిఎం చంద్రబాబు జనరంజక పాలన అందిస్తూ ఎపిని ఇప్పుడిప్పుడే గాడిలో పెడుతున్నారన్నారు. అలాగే నేరస్థుల పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నారన్నారు. జగన్ చెత్త బెదిరింపులకు పోలీసులు బెదరరని హెచ్చరించారు.

యువత ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి

యువత శారీరక దృఢత్వం కోసం వ్యాయామం అలవర్చుకోవాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సూచించారు. ఇటీవల జరిగిన దక్షిణ భారతదేశ బాడీ బిల్డర్ పోటీల్లో తృతీయ స్థానం సాధించిన దస్తగిరి పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో కాలవను మర్యాదపూర్వకంగా కలిశారు. కాలవ దస్తగిరిని అభినందించారు. ఆయన మాట్లాడుతూ దస్తగిరి కొన్నేళ్లుగా బాడీ బిల్డింగ్ వ్యాయామాలు నేర్పిస్తూ యువతకు ఆదర్శంగా నిలిచారన్నారు. దస్తగిరికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే దస్తగిరిని శాలువాతో సన్మానించారు.

అమ్మ పాఠాలే స్ఫూర్తి

ఉపాధ్యాయురాలు జిఎస్‌హెచ్.పుష్పలీల

ప్రజాశక్తి-అనంతపురం సిటీ


ఉపాధ్యాయురాలు జిఎస్‌హెచ్.పుష్పలీల

చిన్న తనంలో అమ్మ నేర్పిన పాఠాలే తాను ఉపాధ్యాయ వృత్తిలో స్థిరపడడానికి స్ఫూర్తినిచ్చాయని ఉపాధ్యాయురాలు జిఎస్‌హెచ్. పుష్పలీల తెలిపారు. అనంతపురం నగరంలోని కెకె కాలనీ మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయిని పుష్పలీల ఈ నెల 28వ తేదీన ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఈ సందర్భంగా ఆమె పలు విషయాలను ప్రజాశక్తితో పంచుకున్నారు. తన అమ్మ జీవ రత్నమ్మ మున్సిపల్ స్కూల్ ఉపాధ్యాయినిగా పనిచేస్తుండడంతో ఆమె ప్రభావం తనపై ఎక్కువగా పడిందన్నారు. తండ్రి హాజరయ్య ఎంఇఒగా పని చేసేవారన్నారు. ఇద్దరూ విద్యాశాఖకు చెందిన వారు కావడంతో తాను ఉపాధ్యాయురాలి అవ్వాలనే కోరిగా కష్టపడి చదివానన్నారు. 1984లో పీజీ పూర్తవగా, 1985 నగరంలోని కెఎస్ఆర్ బాలికల జూనియర్ కళాశాలలో మూడు సంవత్సరాలు అధ్యాపకురాలిగా పని చేశానన్నారు. 1995లో ఉరవకొండ మండలం బుదగవి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో రెగ్యులర్ ఉపాధ్యాయినిగా పోస్ట్ వచ్చిందన్నారు. అటర్వాత పలు ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తూ ప్రస్తుతం నగరంలోని కెకె కాలనీ మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్ విధులు నిర్వహిస్తూ ఈనెల 28న ఉద్యోగ విరమణ చేస్తున్నట్లు తెలియజేశారు. తన కుటుంబం గురించి మాట్లాడుతూ తన భర్త మార్టిన్ నగరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బాటని హెచ్ఒడిగా పనిచేస్తూ నాలుగు సంవత్సరాల క్రితం ఉద్యోగ విరమణ చేశారన్నారు. పెద్ద కుమారుడు జాన్ శామ్యూల్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా, కుమార్తె షారోన్ నెల్లూరు నారాయణ కళాశాల పీజీలో పీడియాట్రిషన్ కోర్సు, రెండవ కుమారుడు జాషువా కెనడాలోని ఓ ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తూ స్థిరపడ్డారన్నారు.

విద్యారంగ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి

ప్రజాశక్తి-శింగనమల

నియోజకవర్గ వ్యాప్తంగా విద్యారంగంలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ బుధవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి వినతిపత్రం ఇచ్చారు. ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సూర్యప్రకాష్, ఉపాధ్యక్షులు తరిమెల గిరి మాట్లాడుతూ శింగనమల లో డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాలల్లో సైన్స్ గ్రూపులు, బాలికల వసతి గృహాలు, గార్లదిన్నెలో ప్రభుత్వ బాలికల హాస్టల్ ఏర్పాటు, కెజిబివిలు, గురుకులాల్లో సీట్ల సంఖ్య పెంపు, గార్లదిన్నె మోడల్ స్కూల్‌కు బస్సు సదుపాయం ఏర్పాటు చేయాలన్నారు. మైనారిటీ గురుకుల పాఠశాలకు భవనాల సంఖ్యను పెంచి నిర్మాణం చేయాలని కోరారు. వీటిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. వినతి ఇచ్చిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సోము, నాగభూషణ, సాయికృష్ణ, రాకేష్ ఉన్నారు.


ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి వినతి ఇస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

జెఎన్‌టియు విసిని కలిసిన ఇంజినీరింగ్ టీచింగ్ అసోసియేషన్

ప్రజాశక్తి -అనంతపురం


విసికి పూలబొకే ఇచ్చి శుభాకాంక్షలు చెబుతున్న ఇంజినీరింగ్ టీచింగ్ అసోసియేషన్ సభ్యులు

అనంతపురం జెఎన్‌టియు వైస్ ఛాన్సలర్‌గా బాధ్యతలు స్వీకరించిన హెచ్. సుదర్శనరావును ఇంజినీరింగ్ కళాశాల టీచింగ్ అసోసియేషన్ సభ్యులు బుధవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అసోసియేషన్ అధ్యక్షులు టి.నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో విసిని కలిసి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీచింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ కె.ఆంజనేయులు, సెక్రటరీ డా॥ఎస్.శారదా, జాయింట్ సెక్రటరీ ఎ.పి.శివ కుమార్, ట్రెజరర్ విష్ణువర్ధన్, సభ్యులు అజిత, దుర్గాప్రసాద్, సుజాత, మమత, ప్రశాంతి, పాల్గొన్నారు.

ఎస్‌విఐటి యాజమాన్యం ఆధ్వర్యంలో జెఎన్‌టియు విసికి సన్మానం


జెఎన్‌టియు విసి ని సన్మానిస్తున్న హెచ్. సుదర్శన్‌రావును ఎస్‌విఐటి యాజమాన్యం

రాప్తాడు : మండలంలోని హంపాపురం గ్రామ సమీపంలో ఉన్న ఎస్‌విఐటి కాలేజీలో జెఎన్‌టియు విసి హెచ్. సుదర్శన్‌రావును ఘనంగా సన్మానించారు. ఎస్‌విఐటి ఇంజనీరింగ్ కళాశాల ఎండి వెన్నపూస రమాకాంత్‌రెడ్డి విసి సుదర్శనరావుకు పూలమాల వేసి శాలువా కప్పి సన్మానించారు. ఆయన మాట్లాడుతూ అనంతపురం జెఎన్‌టియులో విద్యనభ్యసించి ఇక్కడే ప్రొఫెసర్‌గా పని చేసిన ప్రొఫెసర్ డాక్టర్ హెచ్.సుదర్శన్‌రావు ఇదే యూనివర్శిటికీ రెగ్యులర్ విసిగా అవకాశం దక్కడం హర్షణీయమ న్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ టి.విష్ణువర్ధన్, వైస్ ప్రిన్సిపల్ ఎం.విజయభాస్కర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వెన్నపూస శివారెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ హేమసాగర్ పాల్గొన్నారు.

కందుల నగదును రైతుల ఖాతాల్లో జమ చేయండి

ప్రజాశక్తి-శింగనమల

మార్క్‌ఫెడ్ ద్వారా రైతుల నుంచి కొనుగోలు చేసిన కందులకు వెంటనే వారి ఖాతాల్లో నగదు జమ చేయాలని కోరుతూ బుధవారం ఎపి రైతు సంఘం జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్‌కు వినతిపత్రం ఇచ్చారు. జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి సి.మల్లికార్జున, అధ్యక్షులు డి.చిన్నప్పయాదవ్, ఉపాధ్యక్షులు పి.రామకృష్ణ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కంది పంట ఆశించిన స్థాయిలో దిగుబడి రాక, గిట్టుబాటు ధర లేక రైతులు నష్టపోయారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన రూ. 7,550 ఏ మూలకు సరిపోదని, రూ. 2,450 బోనస్ ప్రకటించి క్వింటా రూ. 10వేల ప్రకారం అందించాలన్నారు. వినతి ఇచ్చిన వారిలో నాయకులు మధుయాదవ్, శ్రీకాంత్, ధను, అశోక్, శ్రీరాములు ఉన్నారు.

మహాసభను జయప్రదం చేయాలి

పుట్లూరు : 'ప్రతి ఎకరాకు సాగునీరు, ప్రతి గ్రామానికి తాగునీరు' సాధనకై ఈ నెల 22, 23, 24 తేదీల్లో కడపలో చేపట్టనున్న మహాసభను జయప్రదం చేయాలని ఎపి కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఎపి రైతు సంఘం, కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో మండలంలోని అరకటివేముల గ్రామంలో మహాసభ కరపత్రాలు విడుదల చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల ఉపాధ్యక్షుడు బి.చిన్నకృష్ణుడు, అధ్యక్షుడు ఎన్.గోపాలకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.చిన్నకుళ్లాయప్ప, చిన్న ఓబులేసు, బాలనరసింహుడు, లక్షుమయ్య, ఆంజనేయులు, రాజు, కుళ్లాయప్ప పాల్గొన్నారు.

గుర్తింపు కార్డు ఉన్న రైతులకే పథకాలు : ఎడిఎ

ప్రజాశక్తి-ఉరవకొండ

రైతు విశిష్ట గుర్తింపు కార్డు ఉన్న రైతులకే ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని, ప్రతి రైతు నెలాఖరు లోపు తప్పనిసరిగా



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎడిఎ పద్మజ

గుర్తింపు కార్డు పొందాలని ఎడిఎ పద్మజ సూచించారు. విడపనకల్లు మండల వ్యవసాయ అధికారి పెన్నయ్య ఆధ్వర్యంలో బుధవారం విడపనకల్లు, కరకముక్కల గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఎడిఎ, ఏవో మాట్లాడుతూ డిజిటల్ గుర్తింపు కార్డు (రైతు విశిష్ట సంఖ్య కార్డ్) ప్రాముఖ్యతను వివరించారు. రైతు సేవా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులకు డిజిటల్ గుర్తింపు కార్డు ఇస్తారన్నారు. ఆ కార్డు ఉంటేనే పంట బీమా, నష్ట పరిహారం, వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు, వ్యవసాయ పరికరాలపై రాయితీలు అందుతాయని తెలిపారు. వారితో పాటు ఎఇఒ రాఘవేంద్ర, ఎంపిఇఒ సురేఖ, రైతులు ఉన్నారు.

రైతులు జాగ్రత్తలు పాటించాలి

ప్రజాశక్తి-కణేకల్లు

పంట పొలాల్లో పురుగుల మందు పిచికారి చేస్తున్న సందర్భంలో రైతులు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని ఇన్సెక్టివ్ సైడ్స్ ఇండియా లిమిటెడ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ అధికారి అరవింద్ కుమార్ సూచించారు. మండలంలోని జక్కలవడి గ్రామంలో బుధవారం ట్రాక్టర్ బ్రాండ్ ఆధ్వర్యంలో మందు పిచికారి విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. మందులు పిచికారి చేస్తున్న సందర్భంలో నీరు తాగడం, ఆహార పదార్థాలు, కళ్లను చేతివేళ్లతో తాకడం వంటివి చేయరాదన్నారు. కార్యక్రమంలో కణేకల్ సేల్స్ రిప్రజెంటేటివ్ జి.హుస్సేన్, సేల్స్ అధికారి కుమార్, శరన్, మణికంఠ, లోకేష్, రాజేష్, ఉత్తమ రైతులు ఎర్రిస్వామిరెడ్డి, రఘునాథ్‌రెడ్డి, హనుమంతప్ప, తదితరులు పాల్గొన్నారు.



ఉత్తమ రైతును సన్మానిస్తున్న కంపెనీ ప్రతినిధులు

బూదిగుమ్మ ఆలయ హుండీ లెక్కింపు

ప్రజాశక్తి-బెళుగుప్ప

మండలంలోని రామసాగరం సమీపంలో పెన్నానది ఒడ్డున వెలిసిన బూదిగుమ్మ సంజీవ రాయుడుస్వామి, వెంకటరమణస్వామి ఆలయాల హుండీని బుధవారం ఈవో, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో లెక్కించారు. బూదిగుమ్మ సంజీవరాయుడుస్వామి హుండీలో రూ. 1,36,850 ఉన్నట్లు తెలిపారు. ఈ సొమ్మును ఆలయ అభివృద్ధికి ఖర్చు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఈవో, గ్రామ కమిటీ సభ్యులు, పెద్దలు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డ్ తనిఖీ

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం రూరల్

పట్టణంలోని మార్కెట్ యార్డ్‌లో మ్యాక్స్ ఏజెన్సీ ద్వారా కొనుగోలు చేస్తున్న కందుల సేకరణ ప్రక్రియను బుధవారం ఆర్‌డిఒ వసంత బాబు పరిశీలించారు. సేకరించిన కందులను ఎక్కువ రోజులు నిల్వ ఉంచుకొని రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా సకాలంలో తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.


మార్కెట్‌యార్డ్‌ను పరిశీలిస్తున్న ఆర్డీవో వసంతబాబు


భూ రీసర్వే పరిశీలన

బెళుగుప్ప : మండలంలోని తగ్గుపర్తి గ్రామంలో చేపట్టిన భూ రీసర్వేను ఆర్డీవో వసంత బాబు పరిశీలించి ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా రీ సర్వే చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అలాగే మండలంలోని రెండు వేర్ హౌస్‌లు, అంకంపల్లి గ్రామంలో రైతాసేవాకేంద్రాన్ని తనిఖీ చేశారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ఆయన వెంట తహశీల్దార్ షర్మిల, ఆర్ఐ, వీఆర్వోలు, రైతులు ఉన్నారు.

పార్వతీ, పరమేశ్వరుల విగ్రహ ప్రతిష్టాపన

ప్రజాశక్తి-గుత్తి

మండలంలోని చెర్లోపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పార్వతీ, పరమేశ్వరుల ఆలయాన్ని బుధవారం ప్రారంభించారు. గ్రామం లోని చెన్నకేశవస్వామి ఆలయ ఆవరణలో దాతల సహకారంతో పార్వతీ పరమేశ్వరుల ఆలయం నిర్మించారు. ఈ ఆలయంలో శివలింగంతో పాటు వినాయకుడు, నంది, నాగపడగలు, నవగ్రహ విగ్రహాలను ప్రతిష్టాపన చేశారు. అందులో భాగంగా తెల్లవారుజాము నుంచి ఆలయంలో పురోహితులు, అర్చకులు ప్రత్యేక పూజలు, హోమం కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో సర్పంచి అప్పా వెంకటేష్, జనసేన పార్టీ నియోజకవర్గ కన్వీనర్ వాసగిరి మణికంఠ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ నిర్మాణానికి విరాళాలు ఇచ్చిన దాతలను శాలువా, పూలమాలలతో సత్కరించారు. ఆలయం నిర్మించిన కార్మికులకు దుస్తులు అందజేశారు. భక్తులకు ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం చేపట్టారు.


ఆలయంలో పూజల్లో పాల్గొన్న ప్రముఖులు

బొప్పాయి చెట్లు నరికివేత


గుర్తుతెలియని వ్యక్తులు నరికేసిన బొప్పాయి చెట్లు

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

ఓ రైతు వ్యవసాయ పొలంలో గుర్తుతెలియని వ్యక్తులు బొప్పాయి చెట్లను నరికేసిన సంఘటన బుధవారం మండలంలోని రాయలప్పదొడ్డి గ్రామంలో చోటుచేసుకోంది. బాధిత రైతు తెలిపిన వివరాలు.. వైసిపి మద్దతుదారు, సర్పంచి యనకల్లు రామ్మోహన్ దాదాపు 5 ఎకరాల్లో బొప్పాయి చెట్లను నాటాడు. అవి పూత దశలో ఉన్నాయి. మంగళవారం రాత్రి 9 గంటల సమయంలో రైతు తోటకు వెళ్లి మోటారు స్విచ్ ఆన్ చేసి ఇంటికి వెళ్లిపోయారు. ఇదే అదనుగా భావించిన గుర్తు తెలియని వ్యక్తులు 70 చెట్లను నరికివేశారు. రైతు రామ్మోహన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

In The Court of The Hon'bleVIth Addictional District Judge, Gooty.
(In The Matter obtaining Permission To Lease Property of Minor Gurrala Rohith)
G.W.O.P No:04/2025

Between:
Gurrala Nagaraju S/o Gurrala Ramudu R/o D.No:4-58, Dharmapuram Village, Gooty (M) ...Petitioner

V/S

Nil ...Respondent

ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడము ఏమనగా పై కేసులో మైనరు అయిన **గుర్రాల రోహిత్** కు చెందిన షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని **(Lease)** కౌలుకు మరియు వాటి ద్వారా వచ్చు మొత్తం రుపాయిలు తీసుకొనుటకు పర్మిషన్ ఇప్పించుటకు పై కోర్టులో పిటిషనర్ పిటిషన్ దాఖలు చేసి యున్నాడు.సదరి కేసు 27/02/2025వ తేది ఉదయం 10:30 గంటలకు వాయిదా వేసినారు.ఆ రోజు ఎవరికైె ఆక్షేపణలు ఉన్నచో స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకొనవలెను.లేని యెడల పై కేసు అర్జీదారుడుని పరంగా తీర్మానింతురని యిందుమూలముగా తెలుపడమైనది.

షెడ్యూలు

Item No:1

అనంతపురం రి॥డి॥ గుత్తి సబ్ రి॥డి॥లో చేరిన ధర్మాపురం గ్రామం పొలమునకు చెందిన భూమి.

బాబు	సర్వే నెం.	విస్తీర్ణం	విస్తీర్ణం
Govt.Dry	114 B	A.C 3-42 Cents Paiki	A.C 1-71 Cents

Bounded By:-
East : (Hill) కొండ
West : Land of Nagaraju
North : Land of Mallikarjuna
South : Land of G.Nagaraju

Item No:2

బాబు	సర్వే నెం.	విస్తీర్ణం	విస్తీర్ణం
Govt.Dry	3	A.C 19.99 Cents Paiki	A.C 2.30 Cents

Bounded By:-
East : Land of Dalvai Ranga Swamy
West : Land of Dalvai Ramesh
North : Land of Dalvai Lingaiah
South : Land of Adinarayana

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

S.JAKIR HUSSAIN,
Advocate, Gooty.

పేదలు, విద్యార్థులకు అన్నదానం

ప్రజాశక్తి-అనంతపురం

నిత్యసురభి ఛారిటబుల్ ట్రస్ట్ 'పుట్టినిల్లు' ఆశ్రమం ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలకు,గురుసదన్ ఆశ్రమంలో విద్యార్థులకు అన్నదానం చేశారు. ట్రస్ట్ ఛైర్‌పర్సన్ డాక్టర్. ఎస్.నిర్మలమురళి మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ట్రస్ట్ సభ్యుల సహకారంతో కవీన్ ఆదిత్య చేతుల మీదుగా 150 మందికి అన్నదానం చేశామన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సుబ్రహ్మణ్యం, నబిరసూల్, ఓబుళపతి, కిష్టప్ప, చంద్రశేఖర్, లక్ష్మీనారాయణ, మణిదీప్ పాల్గొన్నారు.

రాజకీయ జోక్యాన్ని నివారించాలి

నార్పల : బీసీల సబ్సిడీ రుణాలపై రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా చూడాలని కోరుతూ బుధవారం సిపిఐ ఆధ్వర్యంలో ఎంపిడిఒ గంగావతికి వినతి పత్రం అందజేశారు. సిపిఐ మండల కార్యదర్శి సాకే గంగాధర్ మాట్లాడుతూ సబ్సిడీ రుణాల మంజూరులో రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా అర్హులకు న్యాయం చేయాలని కోరారు.

20 నుంచి ప్రత్యేక ఆధార్ క్యాంపులు

నార్పల : మండల ప్రజలు ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ గంగావతి ఓ ప్రకటనలో సూచించారు. సచివాలయం-2లో ఈ నెల 20, 21, 24, 28 తేదీల్లో ఆధార్ ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో కొత్త ఆధార్ కార్డు నమోదుతో పాటు ఐదేళ్లు దాటిన చిన్నారులకు బయోమెట్రిక్ అప్డేట్ చేస్తారన్నారు. అలాగే పదేళ్లుగా ఆధార్ కార్డులు అప్డేట్ చేసుకోని వారు అప్డేట్ చేసుకోవాలన్నారు. 18 ఏళ్లు దాటిన వారు తప్పనిసరిగా వేలిముద్రలు అప్డేట్ చేసుకోవా లన్నారు. ఆధార్ పొందిన పదేళ్లలో ఒక్కసారైనా అడ్రస్, ఫొటో తప్పనిసరిగా అప్డేట్ చేసుకోవాలన్నారు.

పేకాట జూదరులు అరెస్టు

ప్రజాశక్తి-బెళుగుప్ప

మండలంలోని కాల్వపల్లి గ్రామంలో బుధవారం పీర్లచావిడిలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో ఎస్ఐ శివ పోలీస్ సిబ్బందితో దాడులు నిర్వహించి 12 మంది జూదరులను అరెస్టు చేశారు. వారి నుంచి రూ. 5,220 నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. ఎస్ఐ మాట్లాడుతూ పేకాట, మట్కా గురించి తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.

మహిళా మార్ట్ పరిశీలన

ప్రజాశక్తి-నార్పల


మార్ట్‌ను పరిశీలిస్తున్న డిఆర్‌డిఎ పిడి ఈశ్వరయ్య

వెలుగు మహిళా మార్ట్‌ను బుధవారం డిఆర్‌డిఎ పిడి ఈశ్వరయ్య సందర్శించి రికార్డులను పరిశీలించారు. ర్యాకుల్లో సరుకులను ఎలా పేర్చుకోవాలో సిబ్బందికి సూచించారు. ఇందులో బహిరంగ మార్కెట్ ధర కంటే తక్కువ ధరకు సరుకులు లభించాలని తెలిపారు. నాణ్యమైన సరుకులను మాత్రమే మార్ట్‌లో అమ్మకానికి ఉంచాలని తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు తయారు చేస్తున్న ఉత్పత్తుల కోసం ప్రత్యేకంగా ఓ ర్యాక్ కేటాయించి, దానిని పిడి ప్రారంభించారు. ఆయన వెంట పిఎం రాధారాణి, డిపిఎం ఫైనాన్స్ సత్యనారాయణ, ఏరియా కోఆర్డినేటర్ సుభద్రమ్మ, ఎపిఎం తిప్పమ్మ, సీసీలు, మార్ట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చెత్తసంపద కేంద్రం తనిఖీ

ప్రజాశక్తి-పుట్లూరు

మండలంలోని అన్ని సచివాలయాల్లో ఉన్న ఎస్‌డబ్ల్యుపిసిలను సక్రమంగా వినియోగించుకోవాలని డిఎల్‌పిఒ విజయ్ కుమార్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి పంచాయతీలో ఎస్‌డబ్ల్యుపిసిలలో సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. అలాగే ఇంటి, నీటి పన్నులను వంద శాతం వసూలు చేయాలన్నారు. అనంతరం స్థానిక ఎస్‌డబ్ల్యుపిసి షెడ్డును సందర్శించి వర్మి కంపోస్ట్ తయారీ, చెత్త సేకరణ గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.

పి-4 సర్వేను నెలాఖరు లోపు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-శింగనమల

మండల వ్యాప్తంగా పి-4 సర్వేను ఫిబ్రవరి నెలాఖరులోపు వంద శాతం పూర్తి చేయాలని ఎంపిడిఒ భాస్కర్ మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఎంపిడిఒ మాట్లాడుతూ అణగారిన వర్గాలను గుర్తించడానికి ఈ నెల 20 నుంచి 28వ తేదీలోపు సర్వే చేయాలన్నారు. ఈ సర్వే పూర్తయ్యే వరకూ ఎవరికీ ఎలాంటి సెలవులు మంజూరు చేయరన్నారు. సర్వేలో ఎవరైనా విధులు సక్రమంగా నిర్వర్తించకపోతే కఠినచర్యలు తప్పవని ఎంపిడిఒ హెచ్చరించారు

రోడ్లపై చెత్తను కాల్చవద్దు : కమిషనర్

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి బుధవారం పలు కాలనీల్లో పారిశుధ్య పనులను పరిశీలించారు. జన్మభూమి రోడ్డులో ఎండిన ఆకులను కుప్పలుగా చేసి నిప్పు పెట్టడం గమనించిన పారిశుధ్య కార్మికుల చేత ఆర్పి వేయించారు. రోడ్డుపై చెత్తను కాలిస్తే కాలుష్యం ఏర్పడి ప్రజల్లో శ్వాస సంబంధిత సమస్యలు తలెత్తుతాయన్నారు. కావున చెత్తను వాహనాల్లో డంపింగ్ యార్డుకు తరలించాలని ఆదేశించారు. శానిటరీ కార్యదర్శులు, ఇన్‌స్పెక్టర్లు చెత్త నిర్వహణపై సరైన చర్యలు తీసుకోవాలన్నారు. ఇకపై రోడ్లపై చెత్తను కాలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.


పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి

ప్రభుత్వ వసతి గృహాలపై నిఘా

ప్రజాశక్తి-గుత్తి

ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థుల భద్రతపై మరింత నిఘా ఉంచుతామని సాంఘిక సంక్షేమ శాఖ ఇన్‌ఛార్జి ఉప సంచాలకులు, ఎఎస్‌డబ్ల్యుఒ బి.రాధిక తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర 1వ వసతి గృహం, కళాశాల వసతి గృహాలను బుధవారం ఆమె సందర్శించి సీసీ కెమెరాలను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థుల భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. గుత్తి, పామిడి, గడేకల్లు వసతి గృహాల మరమ్మతులకు నిధులు మంజూరయ్యా యని వాటితో అవసరం మేరకు మరుగుదొడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు.

నూతన రథం తయారీకి విరాళాలు

ప్రజాశక్తి-ఉరవకొండ

మండలంలోని ప్రసిద్ధ పెన్నహోబిలంలో వెలసిన శ్రీలక్ష్మీనరసింహస్వామి నూతన రథం తయారీకి గురువారం భక్తులు రూ. 25,112 విరాళం అందచేశారు. సెంట్రల్ స్కూల్ హెచ్‌ఎం పి.రాజేశ్వరి, పి.నాగభూషణం దంపతులు రూ. 10,101, బెంగళూరుకు చెందిన పత్తిపాటి వరలక్ష్మి రూ. 10వేలు, ఉరవకొండకు చెందిన మీనుగ డంగూరు సుంకన్న రూ. 5,011ను ఆలయ ఈవో రమేష్‌బాబు, ప్రధాన అర్చకులు ద్వారకానాథ్‌స్వామిలకు అందజేశారు.

నేడు కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి-గుత్తి

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గురువారం కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ బి.జబ్బార్‌మియా తెలిపారు. సమావేశంలో పలు అంశాలపై చర్చిస్తారని, కౌన్సిల్ సభ్యులు, అన్ని విభాగాల అధికారులు హాజరుకావాలని కోరారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం రూరల్

పట్టణంలోని ఎస్‌విజిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు సైబర్ నేరాలు, మోసాలు ఎలా జరుగుతాయి, వాటి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. మొబైల్ వ్యాన్ ద్వారా 30 నిమిషాల వీడియోను విద్యార్థులకు చూపించి ఉదాహరణలతో వివరించి సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఎంవి.శేషయ్య, ఎన్ఎస్ఎస్ అధికారులు డా. కె.శ్రీధర్, కె.రవిశంకర్, అధ్యాపకులు శశికిరణ్, సుధాకర్, లక్ష్మీనారాయణ, గురుమోహన్, రుక్మిణి, విద్యార్థులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌కో ఎస్ఈ బదిలీని ఆపాలి

ప్రజాశక్తి-అనంతపురం సిటీ

ట్రాన్స్‌కో ఎస్ఈ సంపత్ బదిలీని ఆపాలని డిమాండ్ చేస్తూ వైసిపి ఎస్సీ సెల్ మాజీ పట్టణ అధ్యక్షులు సాకే శివశంకర్ ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ట్రాన్స్‌కో ఎస్ఈ సంపత్ కుమార్‌ని కేవలం ఉద్దేశపూర్వకంగానే బదిలీ చేశారని విమర్శించారు. ఉద్యోగోన్నతిపై ఎస్ఈగా బాధ్యతలు చేపట్టి 5 నెలలు కూడా గడవకముందే, రెండేళ్ల కాలపరిమితి కాకనే ఆయన విధులకు భంగం కలిగిస్తూ ఎక్కడా పోస్టింగ్ చూపించకుండా బదిలీ చేయడం అమానుష చర్య అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ప్రజా సంఘాల జేఏసీ ఛైర్మన్ డి.రవిరాజు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్న పెద్దన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి మంత్రి సుదర్శన్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు చంద్ర, గిరిజన ప్రజా సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షుడు జి.మల్లికార్జుననాయక్, నాయకులు, పక్కీరప్ప, రాళ్లపల్లి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

'అవగాహన లేని కమిషనర్ ఉండడం సిగ్గు చేటు'

ప్రజాశక్తి-గుంతకల్లు

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం బీసీ కార్పొరేషన్ రుణాల మంజూరు కోసం నిర్వహించాల్సిన ఇంటర్వ్యూలను మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహమ్మద్ రెండు రోజులు వాయిదా వేశారు. దీనిపై స్పందించిన సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు సాకే నాగరాజు బీసీ కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వహించడంలో మున్సిపల్ కమిషనర్‌కు సరైన అవగాహన లేకపోవడం సిగ్గు చేటని ఓ ప్రకటనలో ఎద్దేవా చేశారు. దరఖాస్తుదారులకు ముందస్తు సమాచారం లేకుండా వాయిదా వేయడం కమిషనర్ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ప్రభుత్వం అన్ని కార్పొరేషన్ల రుణాల యూనిట్లను పెంచాలని, ఇంటర్వ్యూలు సక్రమంగా జరగడానికి కమిషనర్ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

వైభవంగా పెద్ద కదిరప్పస్వామి జాతర

ప్రజాశక్తి-గుంతకల్లు రూరల్

మండలంలోని వెంకటంపల్లి గ్రామంలో బుధవారం పెద్ద కదిరప్పస్వామి తిరుణాల అత్యంత వైభవంగా జరిగింది. తెల్లవారుజామున స్వామి మూలవిరాట్‌కు అర్చన, అభిషేకాలు నిర్వహించారు. ఉచిత సామూహిక వివాహాల్లో భాగంగా నూతన వధూవరులకు దుస్తులు, తాళిబొట్లు, మెట్టెలు అందజేశారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు రామాంజనేయులు, పాల విశ్వనాథ్ ఆధ్వర్యంలో 51 జంటలను ఏకం చేశారు. సాయంకాలం స్వామి ఉత్సవమూర్తిని రథంలో కొలువుదీర్చి రథోత్సవం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్, అతడి సోద రులు నారాయణస్వామి, శీనప్ప, జిల్లా డాక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ హిమబిందు, భక్తులు పాల్గొన్నారు.

జగన్‌పై అనుచిత వ్యాఖ్యలు తగదు

ప్రజాశక్తి-అనంతపురం

వైసిపి అధినేత జగన్‌పై టిడిపి ఎమ్మెల్యేలు, నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని ఆ పార్టీ క్రిస్టియన్ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు వై.ప్రసాద్‌బాబు తెలిపారు. నగరంలో బుధవారం ఆయన మాట్లాడుతూ టిడిపి శ్రేణులు జగన్‌ను దళితుల ద్రోహిగా చిత్రీకరిస్తూ మాట్లాడడం తగదన్నారు. 'జగన్ అబద్ధాలు ఆడుతున్నారు.. దళితులకు అన్యాయం చేస్తున్నారు' అని టిడిపి ఎమ్మెల్యేలు, నాయకులు మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. నిజంగా జగన్ కూటమి నాయకుల తరహాలో అబద్ధాలు ఆడి ఉంటే మీరు అధికారంలోకి వచ్చేవారు కాదన్నారు. ఆయనతో జాకోబ్, ఎన్.సాల్మన్‌రాజు, జె.అబ్రహం, సతీష్, బి.కిరణ్, సునీల్, ప్రసాద్, దేవపుత్ర ఉన్నారు.

నకిలీ ఎరువులు సీజ్

ప్రజాశక్తి-కుందుర్పి

జిల్లా విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు వాసుప్రకాష్, సద్గురుడు బుధవారం స్థానిక శ్రీలక్ష్మీ వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ దుకాణాన్ని తనిఖీ చేసి నకిలీ ఎరువులను గుర్తించి సీజ్ చేశారు. వారు విలేకరు లతో మాట్లాడుతూ ఈ షాపులో కాలం చెల్లిన, నకిలీ పురుగు మందులు, విక్రయానికి అనుమతులు లేని కర్నాటక మందులను గుర్తించామన్నారు. వారిపై కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. సీజ్ చేసిన మందులను మండల ఏవో మహేష్‌కు అప్పగించినట్లు తెలిపారు.

విద్యుత్ తీగలు తగిలి పశుగ్రాసం దగ్ధం

ప్రజాశక్తి-గుత్తి

మున్సిపాలిటీ పరిధిలోని చేట్నేపల్లిలో బుధవారం విద్యుత్ తీగలు తగిలి పశుగ్రాసం దగ్ధమైంది. మండలంలోని బేతాపల్లి గ్రామానికి చెందిన రైతు ధనుంజయ పశు గ్రాసం కోసం ఇసురాళ్లపల్లిలో జొన్న సొప్పను కొనుగోలు చేశాడు. ఆ పశుగ్రాసాన్ని ట్రాక్టర్‌లో తరలిస్తుండగా చెట్నేపల్లిలో విద్యుత్ స్తంభానికి ఉన్న తీగలు తగిలాయి. దీంతో మంటలు చెలరేగడంతో ట్రాక్టర్ డ్రైవర్ జొన్న సొప్పను కిందికి తోసేశాడు. అయినప్పటికీ మంటలు వ్యాపించి పశుగ్రాసం దహనమైంది. దీంతో తనకు తీవ్ర నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు వాపోయాడు.

పేద కుటుంబానికి 'దండు' ఆర్థికసాయం

ప్రజాశక్తి-శింగనమల

మండలంలోని తరిమెల గ్రామానికి చెందిన అంగజాల లక్ష్మీదేవి, బాలయ్య దంపతుల కుమార్తె అఖిల వివాహానికి బుధవారం టిడిపి తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు రూ. 10వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాలకు తమ వంతు అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో తరిమెల గ్రామ కమిటీ అధ్యక్షులు కుమార్ పాల్గొన్నారు.


ఆర్థికా సాయం అందజేస్తున్న దండు శ్రీనివాసులు

IN THE COURT OF THE HON'BLE PRL. DISTRICT JUDGE:ANANTHAPURAMU
(In the matter of obtaiming permission to mortgage 1/6th share in the petition schedule property of Minor Kotaguddam Mrigank Suchandra)
G.W.O.P No:8/2025

Between:
Mudleiahgari Sujatha W/o late K.Ramachandrappa, aged 42 years. Hindu. S.G.Teacher, D.No.18/70/5. Somanath Nagar, Ananthapuramu ...Petitioner

And

Nil ...Respondent

ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడము ఏమనగా పై కేసులో మైనరు అయిన **కోటగుడ్డం మ్రిగాంక్ సుచంద్ర** కు చెందిన 1/6వ భాగం షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అనంతపురం వారికి తనఖా చేసి, వాటి ద్వారా వచ్చిన మొత్తం రుపాయిలు తీసుకొనుటకు అనుమతి కొరకు పై కోర్టులో పిటిషనర్ పిటిషన్ దాఖలు చేసినారు.సదరి కేసు 05/03/2025వ తేది ఉదయం 10:30 గంటలకు వాయిదా వేసినారు.ఆ రోజు ఎవరికైె ఆక్షేపణలు ఉన్నచో స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకొనవలెను.లేని యెడల పై కేసు అర్జీదారురాలు పరంగా తీర్మానింతురని యిందుమూలముగా తెలుపడమైనది.

షెడ్యూలు

House with D.No.18/70/5 situated in R.D. & S.R.D. of Ananthapuramu. Narayanapuram village land within Narayanapuram panchayat area:
Govt. Dry **Sy.No.**210/2B4, **Ac.**1-58 cents out of this **Ac.**O-05 cents or 0.020 hectors bearing **Plot No.**18 within the following **boundaries**:
East : Land in Sy.No.125/ I, **South** : Plot No.22.
West : Plot No.19. **North** : 25 feet Road

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

G.RAMAMURTHY,
Advocate, Ananthapuramu.

ప్రకటన

అనంతపురము జిల్లా, ఆత్మకూరు మండలము, పంపనూరు గ్రామములో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానమునకు సంబంధించి
(1) బ్రహ్మోత్సవాలు సందర్భంగా వివిధ పనులకు గాను కొటేషన్లు కొరడమైనది, **(2)** హైమాస్ ఫోల్,
(3) దేవస్థానమునందు రంగులు వేయుటకు గాను,
వీటికి సంబంధించి దేవస్థానమునకు రేటు తక్కువ నాణ్యత ఎక్కువ గల మెటీరియల్ సప్లై చేయుటకు గాను 5 రోజులలోపు ఈ కార్యాలయానికి కోటషన్‌లు ఇవ్వవలసినదిగా కోరుచున్నాను.

ఇట్లు **బి.బాబు,**
ఆలయ కార్యనిర్వహణాధికారి,
శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానము, పంపనూరు గ్రామము, ఆత్మకూరు మండలము, అనంతపురం జిల్లా.